సిద్ధమకరధ్వజము.

నరములకు పటుత్వము,
శరీరపుష్టి, బలము కలుగ జేయును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ఆలమూరు పోస్టు, చింతల్లూరు. తూర్పుగోదావరి జిల్లా.

ఏజెన్సీ:-2, రతన్ బజారు, మద్రాసు-3.

అందానికి మంచిదారి

మీ జీవిత విజయాలకు అందం అవుసరం. గ్లోరియా అనే సౌందర్యపోషకాన్ని ముఖానికి వ్రాసి తుడిచినంతలో, మంచి కాంతిని, చక్కటి అందాన్ని వెంటనే తెస్తుంది. మీ అందం, దినదినాభివృద్ధికి, నెలకు అధమం కొన్నిసార్లు అయినా గ్లోరియాను వాడండి. ముఖంమీది మొటిమలను, మచ్చలను, ముడుతలను నమ్మకంగా పోగొడుతుంది. గ్లోరియా యొక్క సౌందర్యపోషకశక్తివల్ల మీ ముఖమునకుని, అసహ్యమయిన మదిరూపును పోగొట్టి, ఆకర్షణీయమైన లేతదనాన్ని తెస్తుంది. మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది. ఒకసారి వాడిచూస్తే, మీ రెప్పుడూ విడువరు.

అన్ని షాపుల్లోను దొరకును.

JANITA PRODUCTS. ELURU, (Andhra)

అతి త్వరలో

కురుల్లను బలపరచుటయే గాక, మనోహరమైన నిడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపత్తివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.

రీటా

అందమైన కేశ సంపదకు

రీటో కంపెనీ,
మద్రాసు-1

R-5TG

మిథ్యాసుందరి

'అర నిమిషం' అందామనుకుంది సుందరి.

'అరగంట—' అన్నారు సీతాపతి.

'ఉండండి—అలా తిరిగి ఏదైనా తినివస్తాను. ఆకలిగావుంది—' అంటూ రెండే అంగల్లో బయటికిపోయి జన సముద్రంలో కలిసిపోయాడు.

'ఒకవేళ అతను తిరిగి రాడేమో !' అనుకుని సుందరి పైకిచూసింది. చిన్న సూట్‌కేస్, బెడ్డింగ్ ఉన్నాయి. వాటి కోసమేనా తిరిగివస్తాడని తృప్తిపడింది. నిమిషాలు లెక్కిస్తూ కూర్చుంది బండి బయలుదేరేగంట కొట్టేశారు—గార్డు విజిలు ఆసందడిలో గుండులా దూసుకుపోయింది పచ్చ జెండా కనిపించగానే బండి కదిలింది. సుందరి గుండెలు గబగబ కొట్టుకున్నాయి. అతను తిరిగి రాలేదు

'నాన్నా !....' అంది.

'అవునమ్మా !....నేనూ అదే ఆలోచిస్తున్నా. ఒకవేళ అతని ప్రవర్తన—మాటలు అన్నీ కల్పితాలా—నటనా—అనుకుంటాను—'

'అది కాదండి ! ఆ సామానుకోసమైనా రావాలి కదా ? ఒకవేళ రైలు తప్పిపోయిందేమో !' అంది అమ్మ.

'ఆ !....అది నేను ఒప్పుకోను. చదువుకున్నవాడికి ఆమాత్రం తెలివి ఏడవదేమిటి ?....కొంప తీసి ఎవరినైనా ఖూనీచేసి ఆ సూట్‌కేస్‌లోఉంచి చల్లగా జారుకున్నాడేమో ! ఇలాంటివి పేపర్లో అప్పుడప్పుడు కనిపిస్తున్నాయి' అన్నారు సీతాపతి. సుందరి పరుగెడుతున్న రైల్లోంచి ప్లాటుఫారం మీదెక్కడైనా అతను కనిపిస్తాడేమోనని ఆశగా చూసి తల లోపలికి లాక్కుంది.

మరో అరగంట పరుగెత్తి రైలు ఆగింది. హరినిగురించి ఏ నిర్ణయానికీ రాలేక సుందరి సతమతమవుతూంది. ఆ పెట్టె తెరచిచూస్తే నాన్న ఊహ ఎంతవరకు సరైందో తెలుసుకోవచ్చు. కాని అందుకు ధైర్యం చాలదు—

తలుపు తెరచుకుని హరి లోపలికొచ్చాడు. ముగ్గురూ అతనివంక ఆశ్చర్యంగా, ప్రశ్నార్థకంగా చూశారు.

'సగం కాఫీ తాగుతుంటే బండి కదిలిందండి. పూర్తిగా తాగి దొరికిన పెట్టెలో ఎక్కేశాను—' అంటూ నవ్వాడు.

'బాగుందయ్యా ! గ్లాసెడు కాఫీ తాగటానికి అరగంట చాలదన్నమాట ! మరి కథ నడిపించు—నీకోసంఎదురు చూస్తున్నాం' అన్నారు సీతాపతి.

'ఈ బిస్కట్లు తినండి. ఇవిగో కాలక్షేపానికి పుస్తకాలు....' అంటూ సుందరి కందించాడు. సుందరి వాటివంకైనా చూడలేదు. హరి చెప్పుకుపోయాడు:

'మనసంతా అల్లకల్లోలమై శాంతి లేకపోవటం మూలాన జీవితక్రమం పూర్తిగా మారింది. ఉదయం తొమ్మిదింటికి లేవటం, ఏమిటో పిచ్చిగా తిరగటం, ఏ ఒంటిగంటకో అన్నం తినటం, ఎప్పుడు తలిస్తే అప్పుడు నిద్ర—ఆహారం—

(60-వ పేజీ చూడండి)

ఒక్కొక్కప్పుడు ఇల్లు వదలి ఎక్కడికైనా పారిపోదా మనిపించేది. ఆత్మహత్యగురించి ఆలోచించాను కూడా. రెండు మూడు నెలలు గడిచేసరికి నాలో ఏదో లోపం ఉందన్న సంగతి విశదమైంది. కాని దాని రూపురేఖలు నిర్ణయించలేకపోయాను. డబ్బు — ఆరోగ్యం — హోదా అన్నీ వున్నాయి. కాని ఏదో అగాథం—సిగరెట్లు మొదలు పెట్టాను. ఎవరో బ్రాంది తాగమన్నారు. అప్పుడప్పుడు అది కూడా ప్రారంభించాను. చెడు అలవాట్లు పరిస్థితుల ప్రోద్బలం వుంటేనేకాని రావు. నేను జీవిత లక్ష్యంలోంచి దిగజారిపోతున్నానని తెలుసు. కాని నాఅంతట నేను అడ్డుపడలేను—'

బండి ఆగింది. హరి స్టేషనులో ఎవర్నో గుర్తుపట్టి గబగబ దిగివెళ్ళి కలుసుకుని మాట్లాడ సాగాడు. సుందరికి ముళ్ళమీదున్నట్టుంది. ఏదో పుస్తకం చదవబోయింది—దృష్టి కేంద్రీకృతం కాలేదు.

'నా క్లాస్ మేట్—పెళ్ళిచేసుకుని హాయిగా వున్నాడు' అంటూ తిరిగివచ్చాడు హరి. అతని మాటల్లో ఎక్కడో అసూయ ధ్వనించింది. బండి కదిలేసరికి, కథకూడా కదిలింది—

'అప్పుడే నా జీవితంలో మొదటిసారిగా మెరపు మెరిసింది. ఏదో పెద్ద ఎగ్జిబిషన్. మనశ్శాంతికోసం బయులుదేరాను. దారిలో ఒకరిద్దరు పెద్దలు ఎదురై యోగక్షేమాలు విచారించి, నాన్నను వేనోళ్ళ పొగిడి పెళ్ళిచేసుకోమన్నారు. ఎగ్జిబిషన్‌లో చూడవలసిందేమీలేదు. మనం రోజూ చూసేవస్తువుల్నే ఫ్లగిషీలతో ప్రదర్శించారు — అక్కడే, అస్టాలుదగ్గరే ఆ అమ్మాయి నాకు కనపడింది.' హరి గట్టిగా నిట్టూర్చాడు. ఆమె రూపం కళ్ళముందు కనిపించి ఉంటుంది.

'వర్ణించేందుకు నేను కవినికాను. కళ్ళున్న ఏయువకుడైనా ఆమెను అందాలబొమ్మనే అంటాడు. బరువెక్కి ఆవులించే సౌందర్యం— కళ్ళ కదలికలతో మహాకావ్యాలు సృష్టించగలిగిన ఆ అమ్మాయి మూగదైతేమాత్రం ఏం పోయింది ? లోపల అద్దాన్ని దాచుకుని వెక్కిరిస్తున్న చెంపలు, మెడలో చిన్న గొలుసు, ఓ చేతికి వాచీ, మరో చేతిలో పుస్తకం— అలా ఆమెకేసి చూడటం సభ్యతకాదనుకుని ఏవో బట్టలు కొన్నాను. ఆమె కూడా ఏవో కొని 'ఈ పుస్తకం కూడా దానితో పేక్ చేయండి' అంది తియ్యగా. మా ఇద్దరిపేకెట్లు తయారయ్యాయి. ఎవరో జేబుదొంగ ఓ పెద్దమనిషి పర్సుమీద కన్నేసి కొట్టేశాడు. మరొకరెవరో దొంగను పట్టుకుని చావ బాదుతున్నారు. ఆదృశ్యం చూస్తూ నిలబడ్డాను. వెనక్కి తిరిగిచూసేసరికి ఆ అమ్మాయి అక్కడ లేదు. ఎందుకో ఆమెను మళ్ళీ చూడాలనిపించింది. కాని ఎలా ? ఎప్పుడు ? ఇవీ సమస్యలు—పేకెట్ బరువుగా ఉందని అనుమానంగానేవుంది. విప్పి చూసేసరికి నా అనుమానం నిజమైంది. అది ఆ అమ్మాయిది.

'ఒకరి వస్తువులు నేను చూడను. కాని అట్ట మీది బొమ్మ ఆకర్షణీయంగా ఉండటంతో పేజీలు తిరగవేసేసరికి ఓ చిన్న కాగితంమీద ముత్యాల్లాంటి అక్షరాలు కనిపించి, ఆమె పేరు, చిరునామా తెలియ

మిథ్యాసుందరి

(36-వ పేజీ తరువాయి)

జేశాయి. సుందరి సౌందర్య లక్ష్మికి ప్రతిరూపం—'

కథ ఆగింది. సుందరి ఉలిక్కి పడింది. తన కథానాయికకు తన పేరే పెట్టటంలో అంతరార్థం ?.... ఒకవేళ తన్ను ఏడిపిస్తున్నాడా ?

'నా ఏకాంతమందిరంలో చీకటిని చీల్చుకుంటూ ఆమె అటూ ఇటూ కదిలింది. పుస్తకం తిరిగి ఇచ్చేయటానికి నిశ్చయించాను. దాని ఖరీదు రెండు రూపాయలు. సుందరి కొనుక్కోలేకపోతుందనికాదు. నా నిజాయితీ రుజావుచేసుకుందామని — అదీకాదు— అంతాఅబద్ధం—ఆత్మవంచన—సుందరిని చూడాలని, మాట్లాడాలని ఆకాంక్ష, అణచుకోలేనికోరిక—అద్దం ముందు నిలబడి నా ముఖంకేసి చూసుకున్నా— నాన్నపోయాక, మొదటిసారిగా ఇదే నన్ను నేను చూసుకోటం—ఎందుకో అందంగా ఉన్నాననిపించింది.'

ఒకడు — మొన్న వెన్నెల రాత్రినాడు నేను గాడిదలా ఉన్న దయ్యాన్ని చూశాను.

రెండోవాడు — బహుశా నీ నీడనుచూసి అలా భ్రమపడి ఉంటావు.

—వి. లక్ష్మణరావు (వాల్తేరు)

'అనిపించటమేవిటి ?' అనుకుంది సుందరి.

'ఆ మరునాడు అడ్రసు ప్రకారం బయులుదేరి వెళ్ళాను—తలుపుతీసేవుంది. హాల్లో ప్రవేశించేసరికి సోఫాలో కూర్చున్న సుందరి కనిపించింది. అక్కడ మరెవరూ లేరు. అంతా నిశ్శబ్దంగా ఉంది.'

సుందరి నిట్టూర్చి వెనక్కి జారబడింది.

'నేను మొదట్లోనే చెప్పాను. నా కథ మిమ్మల్ని విసిగిస్తుందని....'

సుందరి నొచ్చుకుని 'అలా అనకండి—మీ కథ వింటూంటే ఏం తోచటంలేదన్నసంగతి కూడా మర్చిపోయాను' అంది.

'సుందరి తృళ్ళిపడి లేచింది. ఆనాడు జడలో దాక్కున్న ఆమె కురుల సౌందర్యం, తలంటుకోగా మనసును చికాకుపర్చింది. మందహాసంచేసి 'ఏం కావాలి మీకు ?' అనడిగింది. నేను జరిగినదంతా వివరించాను.

'థాంక్స్. అలా కూర్చోండి. ఇప్పుడే వస్తాను' అని పుస్తకం అందుకుని రెండడుగులు ముందుకువేసి ఆగి 'కొంచెం ఆలస్యమవుతుంది—కాస్త సంగీతం వినండి' అని రేడియో ట్యూన్‌చేసి లోపలికి వెళ్ళింది. ఏదో విరహగీతం వంపులుతిరిగిపోతోంది. పావుగంట గడిచాక సుందరి టిఫిన్—కాఫీ తీసుకొచ్చింది.

'పది నిమిషాల్లో ఒకర్నిగురించి మరొకరు పూర్తిగా తెలుసుకున్నాం. ఆమెతండ్రి ఓ పెద్ద బట్టల మిల్లు యజమాని. మా నాన్నకుమల్లే అతనికి పొలం—బంగళాలూ వున్నాయి. అభిరుచులు కూడా ఐక్యమయ్యాయి. యూల్ బ్రన్నర్ నటన ఆమె కిష్టమైతే నాక్కూడా—కింగ్‌కాంగ్‌కంటే దారాసింగ్ బలమైనవాడని ఆమె అంటే నేను ఎదిరించలేదు. బాపిరాజులా ప్రపంచంలో బొమ్మలు ఎవరూ గీయలేదని నేనంటే ఆమె వెంటనే అంగీకరించింది. అలా అనుకోకుండా అభిప్రాయాలు ఏకమయ్యాయి. తిరిగి వచ్చేస్తూంటే ఆమెను ఎలా కలుసుకోవాలో, ఎప్పుడు కలుసుకోవాలో తెలిసిందికాదు.

'ఆతరువాత వారంరోజుల్లో ఆమెను అనుకోకుండా రెండే మూడు సార్లు సినిమాలో, బీచ్‌లో కలుసుకున్నా. హృదయాలు మరింత దగ్గరకు వచ్చాయి.

'ఓనాడు సాయంత్రం —

'సుందరిని చూడాలనే కోరిక కట్టలు తెంచుకుని ఉరకలువేస్తోంది. ఈ వారం రోజుల్లో ఆమెను పూర్తిగా అర్థం చేసుకున్నాననే అనుకున్నా. మాటలూ, చేతలూ పరీక్షించి ఓ నిర్ణయానికి వచ్చాను. ఆమె నన్ను ప్రేమిస్తోంది. సుందరి తండ్రితో పరిచయం చేసుకుని ఎలాగైనా పెళ్ళి చేసుకోవాలి. ఆలస్యమెందుకని బయులుదేరితే ప్రకృతి బెదిరించింది. ఆకాశమంతా మబ్బులమయం, అక్కడక్కడా కనిపించి మాయమవుతూన్న వెలుగుముక్కలు — మెరుపులు—దూరంగా ఉరుములు—ఈవానలో వెళ్ళటం తెలివి తక్కువ. సుందరి ఏవిధంగా అర్థం చేసుకుంటుందో ఏమో మరి— ప్రకృతిని నిందిస్తూ గదిలో కూర్చున్నా —

'ఇంటిముందు ఓ కారు పెద్దగా చప్పుడు చేస్తూ ఆగింది. ఏక్సిడెంటేమోనని బయటకువచ్చి చూశాను. గాజుతలుపుల మీదుగా జారుతున్న నీటిబిందువులగుండా సుందరిముఖం పొడుగ్గా కనిపించింది. పరుగెత్తుకువెళ్ళి ఇంట్లోకి తీసుకు వచ్చాను.

'అనుకోకుండా కలుసుకున్నాం' అంది చెదరిన ముంగురులు సరిచేసుకుంటూ. ఆగదిలో ఏదో చిత్రమైన దీపం వెలిగినట్టనిపించింది నాకు.

'అవును. మీరు వద్దనుకున్నా విధి మిమ్మల్ని లాక్కొస్తోంది' అన్నాను ఎత్తిపొడుపుగా.

సుందరి కోపంగా చూసింది.

'అలాంటి అభిప్రాయం నాకుంటే మీయింటికెందుకొస్తాను ?'

'కారు పాడైంది. ముందుకు కదలటంలేదు. గత్యంతరంలేదు.'

'అలాగా !....బాగు చేయటం నాకు చేతనవును. వస్తాను' అంటూ కదలబోయింది. పరిహాసం ప్రమాదంగా పరిణమిస్తుందని చనువుగా చేయి పట్టుకుని ఆపాను. సుందరి ఏమీ అనక చిన్నగా నవ్వింది. ఇల్లంతా చూపించాను. మేడమీది నాగది చూపకూడదనుకున్నాను. కాని సుందరి వదల్లేదు. అక్కడక్కడావున్న బ్రాందీ సీసాలు, జుగుప్స

కరమైన చిత్రాలు — అన్నీ ఆమెకంటబడ్డాయి. సుందరి నాగురించి ఏమనుకుంటుందో ముఖభావాలనుండి తెలుసుకోటానికి ప్రయత్నించాను. ఎప్పటికి మళ్లే నవ్వుతూ ఉంది. అది ఊహాకందని అగాధం.

'పిటితో బాటు సిగరెట్ను వుండితీరాల్సిందే ! మరి మీరు కాలుస్తుండగా నేనెప్పుడూ చూడలేదు సుమండీ' అంది మెట్లు దిగి వస్తూ—

చిన్నగానవ్వి, సమాధానంగా సిగరెట్ వెలిగించాను.

'అరగంట గడిచాక వర్షం బాగా తగ్గిపోయింది. సుందరి కారు బాగుచేసుకుని కదలిపోయింది. సుందరి నా గురించి ఏమనుకుంటుందని మీ అభిప్రాయం?' అని ఆగిపోయాడు హరి.

'అతనేదో కథ చెప్తాడు—కాలక్షేపానికి విందామనుకున్న' సుందరి ఉలిక్కిపడింది. ఆ ప్రశ్నకు ఏమని సమాధానం చెప్పటం ?

'చెప్పండి సీతాపతిగారూ!' అని రెట్టించాడు.

'సుందరి శ్రీమంతురాలంటున్నావ్ — ఇలాంటి దురభ్యాసాలు వాళ్ళకు సహజం. అందుకని ఆమె నిన్ను మంచిగానే అర్థంచేసుకునుండాలి. అదీకాక ఎలాంటి నిరసనభావన కనపర్చలేదు. మనోభావాలను పూర్తిగా దాచివుంచటం ఎవరితరమూ కాదు—'

హరి నవ్వాడు.

'అక్కడే మీరు పొరబడ్డారు. నేను ముందే చెప్పాను. ఆమె హృదయం సముద్రంకంటె లోతైనది. అందులో ఏం ఉన్నది తేలిగ్గా అర్థం కాదు. ఆ తరువాత వారంరోజులు సుందరి ఎక్కడా కనపడలేదు. ఏరోజుకారోజు ఆమెను చూద్దామనుకోటం—అభిమానం అడ్డుపడటం—జరుగుతూ వచ్చింది. చివరకు నేనే వెళ్ళాను ఓనాడు. సుందరి నవ్వుతూ ఆహ్వానించింది. కాఫీ అందించింది.

'ఏమండోయ్ ! మా ఇంట్లో కాఫీ తప్పించి బ్రాందీ దొరకదు. అతిథిసత్కారం సరిగ్గా జరగనందుకు మన్నించండి—' అంది. గుండెను చీల్చివేశాయి ఆమాటలు—అందులోవున్న వ్యంగ్యం నా కర్థమైంది. ఆమె కేం సమాధానం చెప్పాలో తెలియక నవ్వేసి గోడకేసి చూశాను.

'మీ గది గోడలమీదవున్న చిత్రాల్లాంటివి ఇక్కడ లేవండి—మీకోసమైనా తెప్పిద్దామంటే నాన్నగారు కోప్పడతారు'. మరో గుండు దూసుకుపోయింది. సుందరిముఖంకేసి చూశాను.

'ఎక్కడో-ఏమూలో-ఆ చిరునవ్వుమధ్య కాఠిన్యం కనిపించింది. నేను లేచి ఆమెకు దగ్గరగా వెళ్ళాను.

'సుందరీ !....నన్నెందు కిలా ఏడిపిస్తావ్ ?.... దురభ్యాసాలున్న మాట నిజం. ఒకమనిషి పతనమైనంతమాత్రాన అతనికి భవిష్యత్తు లేదనుకోటం పొరపాటు. పరిస్థితుల ఒత్తిడికి ప్రతివాడు తనకూ, సంఘానికీ, సహచరులకూ ఇష్టంలేని పనులు ఎన్నో చేస్తాడు. చెడు అలవాట్లను దండగా గుచ్చి మెడలో వేసుకుంటాడు. అది తనకు సొంద ర్యాన్నిస్తుందని, నలుగురూ అందల మెక్కిస్తారని కాదు. అలాగైనా వాస్తవికతకు మత్తుమందు జల్లి అల్పానందం అనుభవిద్దామని. అలాంటి వ్యక్తుల్ని అసహ్యించుకోరాదు....'

సుందరి ఆశ్చర్యంతో నాకేసి చూసింది. బహుశః ఆమె ఊహించని భావాలను వెలిగక్కివుంటాను.

'మీ భావాలు విశాలమైనవే — పునర్జన్మ ఉన్నదని నమ్మినప్పుడు మీరు మంచిగా ఎందుకు మారకూడదు ?.... అలా స్వచ్ఛతపొందాక నాకు కనిపించండి—చాలు' అంది.

'సుందరికి సమాధానం చెప్పకుండా, చకచకా నడిచి వచ్చేశాను. చిత్తం వచ్చినట్లు నా అంతరంగికాన్ని విమర్శించినందుకు ఒకవంక కోపం, నిజాన్ని ఎత్తిచూపినందుకు మరొకవంక పశ్చాత్తాపం—ఒక దానితో ఒకటి పెనగులాడాయి. అలా నడుస్తూ నడుస్తూపోయి ఏకాంతంగా సముద్రపు ఒడ్డున కూర్చున్నా. ప్రతి నీటిబిందువులోనూ సుందరి సుందరరూపం కనిపించింది. నీటిబిందువు అణువులుగా విడినప్పుడుమాత్రం ఆమె రూపం అంతరించి, 'స్వచ్ఛతపొందాక నాకు కనిపించండి. చాలు' అన్న మాటలు వెలువడ్డాయి. పదే పదే అదే సంబోధన.

'అస్తమిస్తున్న సూర్యుడు ఏదో సందేశం అందించి పోయాడు. వేళ్ళమధ్య తగలడుతున్న సిగరెట్టును కోపంతో అలల మధ్యకు విసిరేశాను. చొక్కా జేబులో వున్న సిగరెట్ కేస్ తళుక్కుమంది. తెరవగానే సంగీతం పాడుతుందని విదేశంనుండి తెప్పించాను. ఏవేవో నిర్ణయాలు చేసుకుని వెర్రి ఆనందంతో ఇంటికి తిరిగి వచ్చాను.'

హరి, కథ ఆపుచేసి సిగరెట్టు వెలిగించాడు. చీకటిపడింది. సుందరి కిటికీలోంచి బయటకు చూసింది. వంకరగా తిరిగి పోతున్న రైలు నల్లత్రాచులా కనపడింది. చలిగాలి జివ్వున కొడుతోంది. అంధకారంలో అసహాయుడి ఆర్తనాదంలా ఇంజను కూతపెట్టింది.

'ఆతరువాత నాలో వచ్చిన మార్పును మీరు ఊహించగలరు' అన్నాడు హరి.

సీతాపతి తల నిలువుగా ఆడించి 'అవును. ఆనాటినుండి క్రమజీవితాని కలవాటుపడివుంటావు. సిగరెట్లు కాల్చటం, బ్రాందీ తాగటం, వేళాపాళా లేకుండా దేశదిమ్మరిలా తిరగటం మానుకునుంటావు. జుగుప్సాకరమైన చిత్రాలు తీసిపారేసి, ఆధ్యాత్మికచింతనను, విజ్ఞానాన్ని ప్రసాదించే పటాలు తగిలించివుంటావు' అన్నారు.

'హరి తృప్తిగా నవ్వి, మీరన్నది నూటికి నూరు వంతులు నిజం—ఆతరువాత కథను పూర్తిచేసేయండి' అన్నాడు. సుందరి అసంతృప్తిగా నిట్టూర్చింది. పసందుగా సాగుతుందనుకున్న కథ అలా ప్రేమవివాహంలో ముగింపుకావటం ఆమెకు సుతరామూ ఇష్టంలేదు. అలా శుభాంతమైవుంటే ఈ అబ్బాయి శోకమూర్తిలా ఇలా ఎందుకు విలపిస్తూ కూర్చుంటాడు ?....కనుక ఆతరువాత ఏదో దారుణమైన సంఘటన జరిగివుండాలి. ఒకవేళ సుందరి చనిపోయిందేమో !....సీతాపతి మెల్లగా దగ్గారు.

'ఆతరువాతి కథ బహు సులభం. నువ్వు రుజుమార్గంలో పడ్డావని రుజువుకాగానే సుందరి నీ మెళ్లో దండవేసి ఉంటుంది. కొంతకాలం ఆనందంగా జీవితనౌక పయనించిఉంటుంది .ఆ తరువాత ఏదో ట్రాజెడీ....' ఆయన ఎలా ముగించాలో తెలియక ఆగిపోయారు.

చిత్రకారుడు—ఎమ్. రతన్ (ఆలూరు)

హరి అసలే బాధలో ఉన్నాడు. తనేమైనా అంటే పుండుమీద కారంలా పని చేస్తుంది. అందుకే మాటల్ని జాగ్రత్తగా ఏరుకుని వాడారు. అందు కనుగుణంగా ముఖభావాలుకూడా ప్రదర్శించారు.

'సీతాపతిగారూ !....మళ్ళీ పొరబడ్డారు. అసలు మా వివాహం జరగనేలేదు....'

సుందరి ఉలిక్కిపడింది.

'అంటే ?....' అనడిగింది అమ్మ.

బండి వెలుగుమధ్య ఆగింది. ప్లాటుఫారంమీద వెండర్ల రొద ఆకాశంవరకూ పరుగెత్తింది.

'మీరు భోజనంచేయరా ? .... ఎనిమిది కావస్తోంది' అన్నాడు.

సుందరి విసుక్కుంది. కథ పూర్తిచేయకుండా ఏమిటీ అవకతవక ప్రశ్నలు ?

'మనం మొదటితరగతి ప్రయాణీకులం. భోజనం ఇక్కడికే వస్తుంది' అన్నారు సీతాపతి. హరి మాట్లాడకుండా దిగి వెళ్ళిపోయాడు.

'ఇతనో గట్టిచిక్కే వచ్చింది. మళ్ళీ ఎప్పు డొస్తాడో ఏమో !' అనుకుంది సుందరి. బండి బయలుదేరేసమయానికి హరి వచ్చాడు. బెడ్డింగు పరిచాడు. 'ఇక నిద్ర గామోలు !' అనుకుంది సుందరి. కథ పూర్తిచేయమని నాన్న అడిగితే బాగుండుననుకుంది. ఒకటి రెండుసార్లు తనే అడిగితే తప్పేముందనుకుంది. అం తా అనుకోటంతోనే ఆగిపోయింది. ఫలితంగా హరి సుఖ నిద్రలో మునిగిపోయాడు. మరో పావుగంటకు అమ్మ, నాన్న కూడా సుషుప్తికి లొంగిపోయారు.

సుందరి పడుకుందికాని కన్ను మూతపడలేదు. రెండు మూడు సార్లు ఏదో నవల చదవటానికి యత్నించింది. కాని మనసు నిలిచిందికాదు. హరి చెప్పిన కథకు ముగింపు ఏమిటి ? ఆమె అతన్ని ప్రేమించింది. అతనిలో చెడుగును తొలగించి మంచిని నిలనాటింది. అనురాగాన్ని చిందించిన ఆమె పెళ్ళిచేసుకోలేదంటాడేమిటి ?... అలా ఆలోచనలు సాగిపోయాయి. అంతూ—దరీ చిక్కలేదు. హరి నిద్రలేస్తాడేమోనని చూసింది. మరో రెండు రోజులదాకా మేలుకునేవాడిలా కనపడలేదు.

రాత్రి పన్నెండుగంటలు.

హరి మేల్కొన్నాడు. ఏదో పెద్ద జంక్షను— అమ్మా, నాన్నా కూడా మేలుకుని టీ తాగారు.

విశ్వసుందరి

'నిద్ర ముంచుకొస్తోందండి—మిమ్మల్ని సస్పెన్సులో ఉంచాను. సుందరి చివరిసారిగా రాసిన ఈ ఉత్తరం చదువుకుంటే కథ ముగింపవుతుంది. నేనెందు కిలా అయానో మీకు అర్థమవుతుంది' అంటూ ఓ నీలిరంగు కాగితం సీతాపతిగారి కిచ్చి మళ్ళీ నిద్రలో మునిగిపోయాడు. ఆయన ఉత్తరం చదువుకున్నాడు. చిత్రవిచిత్రమైన భావాలు సంధ్యాకాశంలో రంగుల్లా ముఖంమీద కదిలిపోతుంటే సుందరి ఆత్రంగా చూస్తూ కూర్చుంది. సీతాపతి తనలో తాను రెండు మూడుసార్లు నవ్వుకుని ఆ ఉత్తరం సుందరి కందించాడు. సుందరి గబాల్న లాక్కుని చదివింది:

'చిరంజీవి శ్రీహరికి ఆశీర్వాదములతో మీ నాన్న వ్రాయునదేమనగా, మన లక్ష్మణరావుగారి స్నేహితుని అమ్మాయి ఇంటరు చదువుకుంది. చక్కనిది. లక్షణమైన వంశం, సంప్రదాయం, ఆచారాలు—అన్నీ ఉన్నాయి. ఆ అమ్మాయిని నీ కిచ్చి వివాహం జరిపిస్తే బాగుండునని నేనూ, లక్ష్మణరావుగారూ ఆలోచించాం. ఆ అమ్మాయి, ఆమె తలిదండ్రులు ఎల్లుండి మద్రాసు వస్తున్నారు. నువ్వుకూడా ఆఫీసుకు నాలుగురోజులు సెలవుపెట్టి వచ్చి అమ్మాయిని చూసుకోవలసింది. ఇద్దరికీ నచ్చితే వెంటనే వివాహం జరిపిద్దాం. కాదు, కూడదు అనకు. బుద్ధిగా మీ నాన్న ఆజ్ఞను శిరసావహించు—నీరాకకోసం ఎదురుచూస్తున్నాం — మీ అమ్మ ఈ సంగతంతా విని తెగ మురిసిపోతోంది. నీ ఇష్టాయిష్టాలు తరువాత చూసుకుందాం. కాని మర్యాదకోసమైనా ముందు రావలసింది. తక్కినసంగతులు నేరుగా మాట్లాడుకుందాం. గమనించవలెను.'

సుందరి తెల్లమొహం వేసింది. ఆమెకు తలా తోకా అర్థంకాలేదు.

'సుందరి కడసారిగా రాసిన ఉత్తరం' అన్నాడాఅబ్బాయి. ఇదేదో తండ్రి కొడుక్కి రాసింది. పోనీ పొరపాటున మరో ఉత్తరం ఇచ్చాడేమోననుకుంటే అతనికి తలిదండ్రులు లేరని ఇందాకనే స్పష్టపరిచాడు. ఆమె అయోమయంగా నాన్నకేసి చూసింది.

సీతాపతి చిరునవ్వు నవ్వి 'ఇంకా అర్థంకాలా?' అన్నారు.

'నేనంతా తెలుసుకున్నాను' అన్న భావన ఆ మాటల్లో స్పష్టమైంది.

సుందరి తల అడ్డంగా ఊపింది.

'అయితే చెప్తాను విను....' అంటూ మొదలు పెట్టేలోగా హరి నిద్రలోంచి లేచి కూర్చున్నాడు. కళ్ళు నులుముకుని, బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని గడియారంవంక చూశాడు.

'అబ్బా !....ఒంటిగంట దాటింది. మద్రాసు దగ్గరపడిందన్న మాట !

ఇంతకూ ఉత్తరం చదువుకున్నారా ?.... అంతా బోధపడిందా ?' అన్నాడు.

'ఆహా !.... అంతా పూర్తిగా అర్థమైంది. నువ్వు ఏమీ అనుకోకుండావుంటే నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. కాస్త సూటిగా, ఉన్న దున్నట్టు చెబుతావా ?' అనడిగారు సీతాపతి.

'తప్పకుండా....' అన్నాడు సిగరెట్టు ముట్టించి.

'నీ పేరు శ్రీహరి. మీ నాన్న వెంకటేశంగారు—మద్రాసులో ప్లీడరు. నువ్వు ప్రస్తుతం పెళ్ళి చూపులకు వెడుతున్నావు. ఇంతసేపూ నువ్వు చెప్పిన కథంతా నిజంగా కథ—'

హరి గుడ్లు తేలేసి గుటకలుమింగాడు. సుందరి చాటుగా నవ్వుకుంది.

'ఏం !....మాట్లాడవ్ ?' అని రెట్టించారు సీతాపతి.

'అక్షరాలా నిజం !....అయితే ఈ సంగతి మీరెలా కనుక్కున్నారు ?' అన్నాడు ఆశ్చర్యంగా.

'ఓయి వెర్రినాయనా !.... ఇంత చక్కగా కథ అల్లి నటిస్తూ వచ్చి చివరి ఘట్టంలో పప్పులో కాలేశావు' అంటూ ఆ ఉత్తరం తిరిగిచ్చారు.

హరి సిగ్గుతో తలవంచుకున్నాడు.

'క్షమించండి. మీరు పెద్దవారు. మీముందు అబద్ధమాడటం నా అభిమతం కాదు. మీ అమ్మాయి ఏం తోచటంలేదని మొదట్నుంచీ విసుక్కుంటున్నారు. ఎవరైనా ప్రయాణంచేస్తే సుఖంగా, హాయిగా ఉండాలని నా అభిప్రాయం. అందుకని ముఖానికి విషాదం పూసుకుని, నేను ఎప్పుడో అల్లిన కథను మీకు చెప్పాను. అంతేకాని మిమ్మల్ని మోసంచేద్దామనికాదు.'

సీతాపతి చిన్నగా నవ్వారు.

'అయితే సుందరి రాసిన ఉత్తరంమాట ?...' అనడిగింది. సుందరి.

'ఇదుగో ఆసక్తిగావుంటే చదవండి' అంటూ మరో ఉత్తరం అందించాడు. సుందరి చదువుకుంది. హరిని సరిదిద్దుతామని అతన్ని ప్రేమించినట్టు నటించిందని, తనకు ముందే వివాహమైందని, తన్ను మర్చిపోవలసిందని ఆ ఉత్తరంలో వుంది.

దూరంగా మద్రాసు కనిపిస్తోంది.

'నీకు పెళ్ళిచేసుకోటం ఇష్టం లేనట్టు మీ నాన్నగారు రాశారు. నిజంగానా ?' అనడిగారు సీతాపతి.

'నాకు నచ్చిన అమ్మాయి దొరికేవరకూ—ఈ చూసే అమ్మాయి ఎలా ఉంటుందో మరి—' అతని కళ్ళల్లో తియ్యటి కలలు మెదిలాయి.

'అంతదాకా ఆగటమెందుకు ? లక్ష్మణరావు గారు నా ప్రియమిత్రులు—నువ్వు చూడబోయే అమ్మాయి నీ కెదురుగానే వుంది.'

సుందరి సిగ్గుతో తల వంచుకుంది. అయితేనేం? క్రీగంట హరిని గమనిస్తూనే వుంది. అతని కళ్ళు తళుక్కుమన్నాయి.

'చూసింది చాలుకాని, ఒకవేళ ఆమెను పెళ్ళి చేసుకున్నా ఇలాంటి కథలు చెప్పమాకు—ఆడువారి బుద్ధి వక్రమార్గంలో వెడుతుంది. జాగ్రత్త !' అని సీతాపతిగారు నవ్వారు. హరి, సుందరి, అమ్మ ఒక్కసారిగా నవ్వితే ఇంజను 'మద్రాసు వచ్చేసింది. పెట్టె బేడా సర్దుకోక ఆ కేరింతా లేమిటి ?' అని కూత లేసింది. ★

80 రోజుల్లో భూ ప్రదక్షిణం

(16 వ పేజీ తరువాయి

క్షణాలమీద ఆ మొలక విరిగి పెద్ద చెట్టు అయి వూడలు వేసింది. వేళ్ళు పారింది.

"అబ్బే. లాభంలేదు. పిచ్చితనం నా దంతా" అనుకున్నాడు. "ఆ పోదూ. పిచ్చో, వెర్రో—ఉన్న దొక్కటే ఉపాయం" అని గొణిగాడు. ఏ మవుతుం దేవిటి మహా అని- ఎవరికో జవాబిచ్చినట్టు తల ఎగరేశాడు. ఇలాటి మొండి రాక్షసుల కిదొక్కటే మందు అని నచ్చజెప్పుకున్నాడు తనకి తనే.

ఉపాయానికి రూపాంతరాలేవీ ఆలోచించలేదు. ఎవరితోనూ చర్చించనూ లేదు. కాని, వెంటనే కదిలి పాములా కొమ్మ వెంబడే చరచర పాకి, కొమ్మ బాగా వంగి నేలను తాకుతున్న అవతలి చివర అందునుంచి దిగజారాడు.

గంటలు కరిగిపోతున్నాయి. చిక్కటి చీకటిమెల్లిగా తెల్లబోతూంది—జరగబోయేథ కథతెలిసినట్టు.

* * *

దురదృష్టవంతురాలు అయూదా మరణానికి వేళ కావచ్చింది — ఒక్కసారిగా భారీతూర్య నాదాలతో దిక్కులు మారుమోగాయి. నిద్రా ముద్రితమైన జనానీకం అంతా జాగరితం అయింది పునరుజ్జీవనంలా ఉంది ఆ దృశ్యం.

ఆలయం ద్వారాలు తెరుచుకొంటున్నాయి. లోపలి నుంచి కాంతి సముద్రం ఒక్క మారుగా పెద్ద కెరటంలా ఇవతలికి విరుచుకు పడింది. కాగడాల కాంతిలో అయూదా కనిపించింది — దూరంనించి చూస్తున్న ఫాగ్ బృందానికి. ఇద్దరు పురోహితులు ఆమెను బలవంతాన పట్టుకుని ఇవతలకు ఈడ్చుకు వస్తున్నారు. ప్రాణ రక్షణ అనేది జీవికి అతి సహజమైన కోరిక. ప్రాణానికి ప్రమాదం వస్తే క్షణంలో గ్రహించగలదు. మత్తు పదార్థాలవల్ల స్పృహ, జ్ఞానం కోల్పోయిన అయూదా కూడా ఆ క్షణంలో అప్రయత్నంగానే ప్రమాదాన్ని గుర్తించి ఉండాలి. ఒక్కమారుగా మత్తును వదిలించుకుని హంతకుల పట్టు తప్పించుకు పారిపోవడానికి శతవిధాల ప్రయత్నిస్తోంది. ఆ దృశ్యం చూడగానే సర్ ఫ్రాన్సిస్ హృదయం ఉద్వేగంతో నిండిపోయింది. ఆవేశంతో అప్రయత్నంగా ఫాగ్ చెయ్యి పట్టుకోబోయేసరికి, ఫాగ్ చేతిలో విప్పిన బాకు కనబడింది.

దూరాన జనంలో సంరంభం చెలరేగింది ఒకసారి. పురోహితులు అయూదాను అదుపులో ఉంచడాని కని తిరిగి భంగు, గంజాయి ధూపం ప్రయోగించినట్టున్నారు. ఆమె తిరిగి కొద్దిగా సోలి పోయింది. ఫకీర్ల చేతులలో వాలి, యాంత్రికంగా నడుస్తున్నది. జనం ఆవేశంలో నినాదాలు, హర్ష ధ్వానాలు, చేస్తున్నారు. జేజేలు కొడుతున్నారు.

(ఇంకా ఉంది) ★